క్లుప్తంగా

ప్రతి ఇంటా పథకాల పంట



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

పీలేరు రూరల్ : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట పండుతోందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గురువారం పీలేరు పట్టణంలోని బండ్లవంక, తిరుపతి రోడ్డు మార్గంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగభూషణం, కాటయ్య, లలితమ్మ, మల్లి, శివ, ప్రసాద్, నరేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న ఏడీఏ వై.వి.రమణరావు

పీలేరు రూరల్ : రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలని ఏడీఏ వై.వి. రమణరావు అన్నారు. గురువారం మండలంలోని బోడుమల్లువారిపల్లెలో తాడిపత్రి జేసీ దివాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో పంటసాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రైతులు ఎగుమతికి అనుకూలమైన పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఆర్‌బీకేలో సాగు పద్ధతులు, అమ్మకాల వివరాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వ్యవసాయ పరికరాల ప్రదర్శన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సమన్వయకర్త డాక్టర్ జె.ఎస్. పాండురంగ, జేసీ దివాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచ్ బి.సి.జయలక్ష్మీదేవి, అమరనాథరెడ్డి, ఏవో రమాదేవి, ఏఈవో నజీర్ తదితరులు పాల్గొన్నారు.

చీకలబైలులో అధికారుల సర్వే



చీకలబైలులో సర్వే రాయిని పరిశీలిస్తున్న అధికారులు

మదనపల్లె : మండలంలోని చీకలబైలులో జెడ్పీ హైస్కూల్ స్థల వివాదానికి సంబంధించి సర్వే నంబర్ 226లో రెవెన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీకే శ్రీనివాసులు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 226లో 4.40 ఎకరాలు రెవెన్యూ రికార్డుల ప్రకారం కుంట పోరంబోకు స్థలంగా నమోదై ఉందన్నారు. ఇప్పటికే ఈ స్థలంలో కొందరు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరిపారని, మరి కొంత స్థలం పాఠశాలకు కేటాయించినట్లు స్థానికులు సమాచారం అందించారన్నారు. ప్రస్తుతం ఈ స్థలానికి సంబంధించి వివాదం నెలకొనడంతో సర్వే నిర్వహించి నివేదిక జిల్లా కలెక్టర్‌కు పంపుతామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కేశప్ప, రూరల్ సీఐ సత్యనారాయణ, మండల సర్వేయర్ ముబారక్, గ్రామ సచివాలయ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు సమర్థంగా పని చేయాలి



అంగన్‌వాడీలకు నియామక పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : అంగన్‌వాడీ సిబ్బంది సమర్థవంతంగా పని చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మదనపల్లె నియోజకవర్గంలోని మదనపల్లె, నిమ్మనపల్లె మండలాలకు సంబంధించి అంగన్‌వాడీ ఖాళీలకు నూతనంగా ఎంపికైన ఉద్యోగులకు నియామకపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీలను బలోపేతం చేసే దిశగా నియోజకవర్గంలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత నెలలో 17 మందికి నియామక పత్రాలు అందిస్తే.. ఈ నెలలో అంగన్‌వాడీ వర్కర్స్ 2, హెల్పర్స్ 8 మొత్తం 10 మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సుజాత, సూపర్‌వైజర్లు రమణమ్మ, చంద్రకాంత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, సదాశివరెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాసులు, వసీం, రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

- సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం
- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి





ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, టి.పసలవాండ్లపల్లెలో కొత్తబోరు వేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తున్న దృశ్యం

గుర్రంకొండ : రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. గురువారం మండలంలోని టి.పసలవాండ్లపల్లె పంచాయతీలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలసి ఆయన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలపై స్పందించి అప్పటికప్పుడు పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇక్కడ అమలు చేస్తున్న నవరత్నాలను దేశంలోని ఎన్నో రాష్ట్రాల్లో ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారుల ఎంపిక పార్టీల కతీతంగా జరుగుతోందన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి కుటుంబాకి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరిందన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకొని జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు.

గంటల వ్యవధిలోనే తాగునీటి సమస్య పరిష్కారం

మండలంలోని టి.పసలవాండ్లపల్లెలో నెలకొన్న తాగునీటి సమస్యను అప్పటికప్పుడు కేవలం గంటల వ్యవధిలోనే కొత్తబోరు వేసి పరిష్కరించారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు టి.పసలవాండ్లపల్లె పంచాయతీలో పర్యటిస్తున్న సందర్భంగా పంచాయతీ పరిధిలోని కలిశంవారిపల్లె, పాత, కొత్త వెంగంవారిపల్లెలు, కామన్నగారిపల్లె గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, చాలా రోజులుగా ఇబ్బంది పడుతున్నామని మహిళలు వారి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎంపీ అప్పటికప్పుడు కొత్తగా బోరు వేయించారు. గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసే సమయానికి బోరులో పెద్ద ఎత్తున నీళ్లుపడ్డాయి. దీంతో మహిళలు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గుట్టకిందపల్లెలో రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. వారంరోజుల్లోగా సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. టి.పసలవాండ్లపల్లె దళితవాడలో బోరు మోటారుకు కొత్త విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరడంతో సమస్య పరిష్కరించారు. బత్తినగారిపల్లెలో గ్రామం మొత్తం పైపులైన్లు ఏర్పాటు చేయాలని కోరడంతో నిధులు మంజూరు చేశారు. దళితవాడలో ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసుకోలేని పేదలకు ఎంపీ వ్యక్తిగతంగా రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. టి.పసలవాండ్ల పల్లెలో కొత్తబోరు, పైపులైన్ల ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. కుమ్మరపల్లె నుంచి మొరంపల్లె మీదుగా టి.పసలవాండ్ల పల్లె గ్రామ కస్పా వరకు కొత్తగా తారు రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరారు. త్వరలోనే రోడ్డు వేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. టి.గొల్లపల్లెలో సీసీరోడ్లు, గ్రామానికి అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, తాగునీటి బోర్లకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వారి దృష్టికి తీసుకొచ్చారు. కేశాపురం- కలిచెర్ల తారురోడ్డుకు త్వరలో మరమ్మతులు చేపడతామని ఎంపీ, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. వీటితో పాటు పంచాయతీ పరిధిలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం గౌరవాధ్యక్షులు నారదరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ రవినాయక్, జెడ్పీటీసీలు సమ్రీన్ ముక్తియార్, గజ్జెల శృతి, మండల సచివాలయాల కన్వీనర్ చింతిర్ల నాగేంద్ర, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, సింగిల్‌విండో డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎల్వీరమణ, మాజీ ఎంపీపీ జమీర్‌ఆలీఖాన్, వైస్ ఎంపీపీ కరుణాకర్, సర్పంచ్‌లు గోపాల్‌నాయుడు, విశ్వనాథ్, మస్తాన్‌రెడ్డి, సింగంశెట్టి రెడ్డికుమార్, జగన్‌మోహన్, రెడ్డెమ్మకొండ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపీటీసీలు రాజగోపాల్, యాకూబ్, ఎస్వీ రమణ, ఖదీర్‌లు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయుల విగ్రహ ప్రతిష్టకు తరలిరండి

తంబళ్లపల్లె : మదనపల్లెలో ఈ నెల 24వ తేదీన శ్రీకృష్ణదేవరాయుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి ప్రజలు తరలిరావాలని టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్ కోరారు. గురువారం ఆయన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి స్వగృహానికి వచ్చారు. ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులవిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ప్రజలు రావడానికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, పార్టీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, నాయకులు కొండాసిద్ధార్థ, అమరనాథ్, బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణ, సురేంద్ర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుదాధారక్‌రెడ్డి, రెడ్డికోట రామస్వామి, కోటకొండ మల్లికార్జున, రెడ్డికుమార్, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకెళ్దాం



మాట్లాడుతున్న పోకల అశోక్‌కుమార్

వాల్మీకిపురం : బలిజలు అందరూ ఐక్యమతంతో ముందుకెళ్లాలని టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బలిజ సంఘం నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 24న మదనపల్లిలో బలిజసేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకష్ణదేవరాయలు విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి అందరూ రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, సోమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ రమేష్‌బాబు, డాక్టర్ శ్రీనివాసులు, రిటైర్డ్ ఉద్యోగులు వి.శంకరయ్య, సారధి, బలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు.

మెజార్టీలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లె : ఎప్పుడు ఎన్నికలు జరిగినా నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి అత్యధిక మెజార్టీ సాధించి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని ఎమెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో చర్చించారు. గత ఎన్నికలలో జిల్లాలోనే అత్యధిక మెజార్టీ రావడంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వద్ద గుర్తింపు పొందగలిగామన్నారు. అందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయగలిగామన్నారు. మల్లయ్యకొండకు రోడ్డు, ఆలయ పునఃనిర్మాణంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు రావడం జరుగుతోందన్నారు. మల్లయ్యకొండను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మా నమ్మకం జగనన్నే-మా భవిష్యత్తు జగనన్నే కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్తున్న మన జగనన్న సైన్యానికి ప్రజలే స్వాగతించి తాము పొందిన లబ్ధి, జీవనంలో కలిగిన మార్పులు, కుటుంబాలు అభివృద్ధి బాటలో పయనించిన తీరుపై వివరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుల పనికిరాని విమర్శలను ప్రజలు గుర్తించారని, చంద్రబాబు మోసపూరిత మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌డీవో లక్ష్మీపతి

తంబళ్లపల్లె : మండలంలో జరుగుతున్న పనులు, సర్వేలు, ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేయడం వంటి కార్యక్రమాలలో అనుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి ఆదేశించారు. గురువారం తంబళ్లపల్లె, కన్నెమడుగు, పరసతోపు, గుండ్లపల్లె గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఉద్యోగుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సచివాలయాల వారి సమీక్ష నిర్వహించారు. 6 ఏళ్లలోపు చిన్నపిల్లలకు ఉచితంగా ఆధార్‌కార్డు మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఇందుకు వారి బర్త్‌సర్టిఫికెట్లు, సమాచారాన్ని పూర్తిగా ఉండేలా ఆధార్‌కార్డులో అప్‌డేట్ చేయాలన్నారు. 2016 ముందు ఆధార్‌కార్డుదారులు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. లేకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నష్టపోవాల్సి ఉందన్నారు. ఎస్‌డిజి సర్వే సకాలంలో పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు పనులు, జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



అధికారులతో చర్చిస్తున్న ప్రజాప్రతినిధులు

రామసముద్రం : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించే జగనన్న ఆసరా కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా హాజరుకానున్నట్లు ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ భాస్కర్‌గౌడు తెలిపారు. ఈ మేరకు గురువారం జగనన్న ఆసరా కార్యక్రమం నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో వారు చర్చించి, సమావేశ స్థలాన్ని పరిశీలించారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం స్థానిక కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, యూత్ అధ్యక్షుడు నంద, కృష్ణారెడ్డి, ప్రకాష్, రమణప్ప, రాధా, ఐకేపీ ఏపీఎం సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు చింతపర్తిలో గడపగడపకు వైఎస్సార్‌సీపీ

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తిలో ఉదయం 6 గంటలకు చింతపర్తి సచివాలయ పరిధిలోని డీఎస్పీ వీధి, రైల్వేస్టేషన్ రోడ్డులో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో షబ్బీర్ అహమ్మద్ గురువారం తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం



మదనపల్లె : మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక అధికారి మాబూసుబాన్



పీలేరు : అగ్ని ప్రమాదాలపై కరపత్రాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మదనపల్లె : అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తత కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి కె.మాబూసుబాన్ అన్నారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా చివరి రోజు స్థానిక అగ్నిమాపక కేంద్రంలో తమ అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని బైక్ షోరూమ్స్ యాజమాన్యం, సిబ్బంది, స్థానిక ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు. ముందుగా మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే ఈ కింది నంబర్లకు 101, 08571-222101, 9963735597 సమాచారం అందించాలని కోరారు.

పీలేరు : స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని మాపక కేంద్ర అధికారి సుబ్బరాజు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నుంచి ఎలా బయటకు తరలించాలి, ఎలా రక్షించాలో ప్రయోగాత్మకంగా సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుబ్బరాజు, శ్యాంప్రసాద్, నాగిరెడ్డి, హేమాద్రిరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, వెంకటేష్, వెంకటరమణ, రెడ్డిశేఖర్, షఫీ షకీల్‌నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు : స్థానిక ఫైర్ కార్యాలయం వద్ద స్థానికులు, యువకులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన నిర్వహించారు. ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డెమో రూపంలో చూపించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఉపయోగించాల్సిన పరికరాలపై అగ్నిమాపక అధికారి క్రిష్ణయ్య వివరించారు. అనంతరం విద్యార్థులతో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, విద్యార్థులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుభరోసాకు లబ్ధిదారుల నమోదు

మదనపల్లె : వైఎస్సార్ రైతు భరోసా పథకానికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త లబ్ధిదారులు తమ పేర్లను ఈ నెల 28లోపు ఆర్‌బీకే కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసాకు దరఖాస్తు చేసుకునే కొత్త లబ్ధిదారులు తమ 1బి, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌లతో ఆర్‌బీకే సిబ్బందిని కలిసి నమోదు చేయించుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను 30లోపు వ్యవసాయ అధికారి పరిశీలించి ఆమోదిస్తారన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి 28లోపు ఆర్‌బీకేలలో రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మెడికల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె : పట్టణంలోని రామారావు కాలనీ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఏఎస్ఎంలు తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేయగా మెడికల్ ఆఫీసర్ కక్షపూరిత దోరణితో వారికి మెమోలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సచివాలయ ఏఎస్ఎంలు అర్బన్ హెల్త్ సెంటర్‌కు సంబంధం లేదని, వారితో మెడికల్ ఆఫీసర్ సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మెడికల్ ఆఫీసర్ తీరుపై డీఎంఅండ్‌హెచ్‌వోకి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఏఎస్ఎంలకు ఇచ్చిన మెమోలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరారు. లేకుంటే రామారావుకాలనీ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ తీరుపై ఆందోళన చేపడుతామన్నారు.

ఆశా కార్యకర్తల వేధింపులపై చర్చకు సిద్ధం



మాట్లాడుతున్న ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ

మదనపల్లె : ఆశా కార్యకర్తల వేధింపులపై బహిరంగ చర్చకు సిద్ధమని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఆశా వర్కర్లతో కలిసి ఆమె మాట్లాడారు. ఆశ కార్యకర్తలపై అక్కసుతోనే హెల్త్ సెక్రటరీలు సీఐటీయూ నాయకులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్న ఆశా కార్యకర్తల ఐక్యతను హెల్త్ సెక్రటరీ సహించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై ఉన్నతాధికారులను కలవనీయకుండా ఆశా కార్యకర్తలను హెల్త్ సెక్రటరీలు అడ్డుకోవడాన్ని ఖండించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మల్లీశ్వరి, కవిత, శంకరమ్మ, చంద్రకళ, నాగమల్లేశ్వరి, పుణ్యవతి, హాజీరాబానూ, విమల తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పదవికి వన్నె తీసుకురావాలి



ఏఎంసీ చైర్మన్ యల్లయ్యను అభినందిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవికి వన్నె తీసుకురావాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలను కొత్తగా ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన యల్లయ్య మర్యాదపూర్వకంగా కలసి వారిని దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం యల్లయ్యను ఎంపీ, ఎమ్మెల్యేలు సత్కరించి అభినందించారు. త్వరలోనే పీలేరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, కేవీపల్లె జెడ్పీటీసీ గజ్జెల శృతి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా భావం అలవర్చుకోవాలి

పెద్దమండ్యం : ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని ములకలచెరువు సీఐ సాదిక్ అలీ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద గురువారం వృద్ధులు, వితంతువులైన 20 ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ కోసం సరుకులను సీఐ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులైన ముస్లిం మహిళలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే తన వంతు సహాయంగా రంజాన్ పండుగ సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవాభావంతో ప్రతి ఒక్కరూ పేదలకు, వృద్ధులకు, వితంతువులకు సహాయపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అధునాతన హంగులతో షాదీమహల్ నిర్మాణం



డీఈఈవోతో మాట్లాడుతున్న సర్పంచ్ హబీబ్‌బాషా

పీలేరు రూరల్ : పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గంలో అధునాతన హంగులతో షాదీమహల్ నిర్మించనున్నట్లు సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. మూడు రోజుల క్రితం ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి షాదీమహల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో గురువారం మదనపల్లె డీఈఈపి. కరీముల్లాఖాన్ షాదీమహల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంపీ సహకారంతో షాదీమహల్‌ను త్వరితగతిన నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ తేజేశ్వర్‌రెడ్డి, నాయకులు అల్లావుద్దీన్, గడిబాషా, మగ్బుల్, రెడ్డిబాషా తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణపై అవగాహన

పీలేరు : వడదెబ్బ నివారణకు అవగాహనే ఔషధమని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. గురువారం తలపుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పీలేరు పట్టణం పరిసర ప్రాంతాల్లో ఇటుకల తయారీ కూలీలకు వడదెబ్బ - నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో నీరు అధికంగా తాగాలని సూచించారు. మజ్జిగ, పండ్ల రసాలు, గ్లూకోజ్, కొబ్బరినీరు తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ, ఏఎన్ఎం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

పెద్దతిప్పసముద్రం : కాట్నగల్లు పంచాయతీ మద్దిరెడ్డిపల్లి సమీప పొలాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్ఐ మధురామచంద్రుడు గురువారం తెలిపారు. వారి వద్ద లభించిన రూ.1,600ను స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేయాలి

కలకడ : క్షేత్రసహాయకుడు (ఫీల్డ్‌అసిస్టెంట్) అక్రమాలను విచారణ చేసి, కూలీలకు న్యాయం చేయాలని గ్రామస్తులు గురువారం ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. స్థానికుల కథనం మేరకు మండలంలోని నవాబుపేట పంచాయతీకి చెందిన ఫీల్డ్‌అసిస్టెంట్ ఎస్.గురుమూర్తి ఉపాధి హామీ పథకంలోని మస్టర్లలో పేర్లు అధికంగా నమోదు చేయడం, వారి కుటుంబ సభ్యులు పనులు చేయకున్నా నమోదు చేసుకోవడం, జేసీబీలతో పనులు చేయించి, కూలీల ద్వారా మెరుగులు దిద్ది దొంగ మస్టర్లతో నగదు స్వాహా చేసినట్లు ఆరోపించారు. రూ.లక్షకు పైగా దొంగ ఫేఆర్డర్‌లు ఉండగా ఆధారాలతో అందజేశారు. ఇందుకు స్పందించిన ఎంపీడీఓ నారాయణ వెంటనే విచారణ చేసి, నివేదికలు సిద్ధం చేయాలని ఏపీఓను ఆదేశించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MADANAPALLE

O.S.: 805 of 2021

Plaintiff : G. Neelima reptd., by her General Power of Attorney holder Gangarapu Prabhakar Naidu

// VS//

Defendants: Gangasani Ramanadha Reddy and another

NOTICE TO 2nd DEFENDANT

To

D-2: Gangasani Manasa Reddy, D/o G. Ramanadha Reddy, W/o Durga Prasad, residing at D.No. 17-169-17, Lakshmi Nagar, Madanapalle Town, Annamayya District.

Madam,

The above case is posted to 08.05.2023 for your appearance. So, please take summon and attend before the above Hon'ble court on 08.05.2023 at about 10-30 a.m., either in person or through an advocate and file your objections, failing which the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)

B.CHANDRASEKHAR RAO, B.A. LL.B.,
G.Krishnamurthy, B.A. B.L.,
M.Chenna Krishna, B.Com., B.L.,
Advocates, Madanapalle.